క్లుప్తంగా

వరికూటి కోటమ్మకు ఘన నివాళులు



కోటమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కరణం

చీరాల: వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వరికూటి అమృతపాణి, కొండపి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబుల మాతృమూర్తి వరికూటి కోటమ్మ మృతిచెందడంతో ఆదివారం ఒంగోలు శ్రీనగర్‌కాలనీలో కోటమ్మ మృతదేహానికి చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి నివాళులర్పించారు. వరికూటి సోదరులను పరామర్శించి కుటుంబానికి ఎమ్మెల్యే సంతాపం తెలిపారు. అలానే మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కర్నేటి వెంకట ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు కీర్తి వెంకటరావు, కంపా అరుణ్, బత్తుల అనీల్, గోలి స్వాతి, చీరాల వైస్సార్ సీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని వరికూటి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గడప గడపకు మన ప్రభుత్వం నేడు

మేదరమెట్ల: కొరిశపాడు మండలంలోని పీ.గుడిపాడు గ్రామంలో సోమవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదివారం నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పాల్గొంటారని తెలిపారు.

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తు

బల్లికురవ: కస్తూర్బాగాంధీ గురుకుల బాలికల విద్యాలయంలో 6వ తరగతి, ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరంలో చేరేందుకు బాలికలు దరఖాస్తు చేసుకోవాలని బల్లికురవ కేజీబీవీ ప్రిన్సిపల్ కె.సరళకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్మీడియేట్ ఎంఈసీ గ్రూపులో 40 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఏప్రిల్ 20వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనాథలు, సింగిల్ పేరెంట్, వైకల్యం కలిగిన బాలికలకు ప్రాధాన్యత ఉంటుందని, వివరాలకు 91103 69460 సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

28న ప్రతిభామూర్తులు సాహిత్య కార్యక్రమం

అద్దంకి: పట్టణంలోని కేర్ అండ్ క్యూర్ హోమియో వైద్యశాల ఆవరణలో ఈ నెల 28న సాయంత్రం 6 గంటలకు ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ యూనియర్ ఆధ్వర్యంలో ప్రతిభామూర్తులు సాహిత్య కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పీసీహెచ్ కోటయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సభా కార్యక్రమంలో గురజాడ అప్పారావు, చలనచిత్ర కథానాయకుల శోభన్ బాబు గురించి గాడేపల్లి దివాకరదత్తు, ఆర్‌వీ రాఘవరావు ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమానికి సాహితీవేత్తలు, సాహిత్య అభిమానులు హాజరు కావాలని వారు కోరారు.

నేడు కారంచేడులో స్పందన

కారంచేడు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఎస్ వెంకటరత్నం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి నిర్వహించే ఈ స్పందన కార్యక్రమంలో రెవెన్యూ, విద్యార్థులు, గ్రామస్తులు, రైతుల సమస్యలపై అర్జీలు పెట్టుకోవచ్చన్నారు. అలాగే ఈ స్పందన కార్యక్రమానికి అన్ని శాఖల సిబ్బంది తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

28న మండల సర్వసభ్య సమావేశం

యద్దనపూడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 28వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కృష్ణ కుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పులగం రజనీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల, గ్రామస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె కోరారు.

ఆసరా కింద మండలానికి రూ. 8.16 కోట్లు

బల్లికురవ: వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా మండలంలోని 1097 స్వయం సహాయక గ్రూపులకు 3వ విడత కింద రూ.8.16 కోట్లు మంజూరు చేసినట్లు వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం బీ. సురేంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ మొదటి వారంలో రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య చేతుల మీదుగా చెక్కులను గ్రూపు మహిళలకు బల్లికురవలో అందజేస్తామని ఏపీఎం వివరించారు.

గాలికుంటు టీకాలు వేయించాలి

బల్లికురవ: పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా గ్రామాలవారీగా ఉచితంగా టీకాలు వేస్తున్నామని అవకాశానికి పశుపోషకులు వినియోగించుకోవాలని మండల పశువైద్యాధికారి పీ మహేశ్వరరావు ఆదివారం తెలిపారు. 4 నెలల దూడల నుంచి 8 నెలల చూడు గేదెల వరకు టీకాలు వేయించుకోవచ్చని వైద్యాధికారి వివరించారు.




సమావేశమైన డ్వాక్రా మహిళలు

- పొదుపు సంఘాల మహిళలకు ఆర్థిక భరోసా
- వైఎస్సార్ ఆసరా కింద నగదు బదిలీతో సంబరాలు
- సీఎం వైఎస్ జగన్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు
- ఆనందం వ్యక్తం చేస్తున్న మహిళలు

చెప్పామంటే.. చేస్తామంతే

జే.పంగులూరు: ఇచ్చినమాట తప్పని ధీరుడు సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి. సీఎం అయ్యాక నవరత్నాల సంక్షేమ పథకాలతో పాటు, చెప్పని మాటను కూడా నెరవేర్చిన ఘనత ఆయన సొంతం. అక్కచెల్లమ్మలకు పొదుపు సంఘాల పేరిట ఉన్న రుణాలు మొత్తాన్ని నాలుగు దఫాల్లో నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేస్తామని పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీని సీఎం జగన్ అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మూడో విడత సాయం శనివారం మహిళల బ్యాంకు ఖాతాలకు జమ అయ్యింది. దీనితో నియోజకవర్గంలోని అద్దంకి, సంతమాగులూరు, బల్లికురవ, కొరిశపాడు, జే పంగులూరు మండలల పొదుపు సంఘాల మహిళలు సంబరాలు చేసుకుంటున్నారు. మహిళ ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పనిచేస్తోంది. గత ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడు మహిళలను ఏవిధంగా మోసం చేశారో మనం దరికీ తెలుసు. కాని జగనన్న ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పొదుపు సంఘాలకు మూడు దఫాలుగా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు రూ. 12.67 కోట్లు పొదు సంఘాల మహిళల ఖాతాల్లోకి జమయ్యాయి. ప్రతి ఒక్క పొదుపు మహిళ ఆర్థికంగా ముందుకు పోవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది. ఐదు మండలాలకు కలిపి 5272 గ్రూపులకు 52745 మంది సభ్యులకు మూడో విడత రూ. 4.22 కోట్లు మూడో విడత కింద డ్వాక్రా మహిళల పొదుపు ఖాతాలోకి జమయ్యాయి.

నియోజకవర్గ వ్యాప్తంగా మూడో విడత వైఎస్సార్ ఆసరా

మండలం	గ్రూపులు	సభ్యులు	నగదు రూ.లక్షల్లో
అద్దంకి	975	9753	652.19
బల్లికురవ	1097	10974	815.62
జే.పంగులూరు	982	9825	771.98
కొరిశపాడు	1071	10717	848.54
సంతమాగులూరు	1147	11476	1136.67

మహిళలు ఆర్థిక పురోగతి సాధిస్తున్నారు..



జగన్న ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో మహిళలు ఆర్థిక పురోగతి సాధిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు వినయోగించుకొని అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారు. మహిళలకు జగనన్న ప్రభుత్వం కొండంత అండ. మహిళల అభ్యున్నతికి ఎప్పుడు వైఎస్సార్ సీపీ కృషి చేస్తుంది. మహిళలకు ఎప్పటికీ పుట్టినిల్లు వంటింది వైఎస్సార్ సీపీ

– బాచిన కృష్ణచైతన్య, ఏపీ శాప్ నెట్ చైర్మన్

మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు..



ప్రభుత్వం మహిళలకు ప్రవేశ పెడుతున్న పథకాలతో మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు. మూడు దఫాలుగా డ్వాక్రా మహిళలు అందుతున్న వైఎస్సార్ ఆసరాతో మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుంది. మండలంలో మూడో విడత కింద 982 గ్రూపులకుగాను రూ. 771.98 లక్షలు డ్వాక్రా మహిళల ఖాతాలోకి జమకానున్నాయి.

ఏపీఎం, జ్యోతి ప్రసాద్‌బాబు, జే.పంగులూరు

మహిళలకు అండగా జగనన్న..



ప్రతి మహిళలకు ఎప్పుడు మన ముఖ్య మంత్రి అండగా ఉన్నాడు. మా గ్రూపు మొదలుపెట్టి ఇప్పటికి 28 ఏళ్లు అయింది. వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి డ్వాక్రా మహిళల జీవితాల్లో వెలుగులు వచ్చాయి. ఇంటి పట్ట మా పేరునే, లోన్లు మా పేరునే ప్రతి పథకం మహిళలకే ఇస్తూ వారివెన్నంటే ఉంటున్నాడు మన సీఎం.

వలేరు మేరిమ్మ, డ్వాక్రా గ్రూపు, బూదవాడ

జగనన్న ఎంతో మేలు చేస్తున్నాడు..



ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ప్రభుత్వ పథకాలు ఎంతో అండగా నిలుస్తున్నాయి. మా గ్రూపులో మూడో విడత ఆసరా కింద రూ. 1.17 లక్షలు గ్రూపులకు జమయ్యాయి. ఇంతేకాక నేను జగనన్న చేయూత, చేదోడు కింద ఎంతో లబ్ధిపొందాను. వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి మేము ఎంతో ఆర్థిక అభివృద్ధి చెందాం.

– నూతలపాటి సోవమ్మ, డ్వాక్రా గ్రూపు బూదవాడ

నేడు ఆసరా చెక్కుల పంపిణీ

జే.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు వైఎస్సార్ ఆసరా మూడవ విడత కార్యక్రమం జరుగుతుందని ఆదివారం ఏపీఎం జ్యోతి ప్రసాద్ బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్, ఏపీ శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య పాల్గొన్ని డ్వాక్రా మహిళలకు చెక్కు పంపిణీ చేస్తారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల డ్వాక్రా మహిళలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

రేపు మూడో విడత వైఎస్సార్ ఆసరా సమావేశం..

పర్చూరు: పర్చూరు వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఈ నెల 28వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు మూడవ విడత వైఎస్సార్ ఆసరాకు సంబంధించిన సమావేశం నిర్వహించనున్నట్లు ఏపీఎం లాజరు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పాల్గొంటున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు.

నేడు కారంచేడు, స్వర్ణ గ్రామాల్లో ఆమంచి పర్యటన

కారంచేడు: చీరాల మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆమంచి కృష్ణమోహన్ సోమవారం మండలంలోని కారంచేడు, స్వర్ణ గ్రామాల్లో పర్యటించనున్నట్లు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు మండల కేంద్రం కారంచేడు డాక్టర్ రామానాయుడు కల్యాణ మండపంలో టీడీపీ ప్రభుత్వంలో జరిగిన స్కిల్ డవలప్‌మెంట్ భారీ స్కామ్‌పై విలేకర్ల సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి మండలంలోని స్వర్ణ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద డాక్టర్ వైఎస్సార్ ఆసరా మూడో విడత లబ్ధిదారులకు, అక్క, చెల్లెమ్మలకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన వైఎస్సార్ సీపీ జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చెయ్యాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

అద్దంకి/అద్దంకి రూరల్: ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొటంతో ఒకరికి గాయాలైన ఘటన ఆదివారం అద్దంకి పట్టణంలోని కలవకూరు వెళ్లే రోడ్డులో చోటు చేసుకుంది. అందిన వివరాల మేరకు.. బల్లికురవ మండలం చెన్నుపల్లి గ్రామానికి చెందిన తంగిరాల గోపి బైక్‌పై కలవకూరు మీదుగా అద్దంకి వస్తున్నాడు. ఈక్రమంలో కలవకూరు రోడ్డులోని మలుపువద్ద ఎదురుగా వస్తున్న బైకును ఢీకొన్నాయి. గోపికి గాయలవటంతో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

మోపెడ్, బైకు ఢీ..

మరో ఘటనలో టీవీఎస్ మోపెడ్, బైకు ఢీకొన్న ఘటన ఆదివారం అద్దంకి పట్టణంలో చోటుచేసుకుంది. అద్దంకిలోని రాజీవ్ కాలనికి చెందిన ఎస్కే మస్తాన్‌వలి టీవీఎస్ మోపెడ్ మీద రామ్‌నగర్ వైపు వస్తూ అదే రోడ్డులో ముందు వెళ్తున్న బైకును ఢీకొట్టాడు. దీంతో బైకు మీదనున్న కాంచనకు, టీవీఎస్ మోపెడ్ నడుపుతున్న మస్తాన్‌వలికి గాయలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108లో క్షతగాత్రులను అద్దంకి ప్రభుత్వ వైద్యాశాలకు తరలించారు. తలకు గాయాలైన కాంచనను మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. మస్తాన్‌వలి అద్దంకి ప్రభుత్వ వైద్యాశాలలో చికిత్స పొందుతున్నాడు.

విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వాలని వినతి



ఎమ్మెల్యే కరణం బలరామ్‌కు వినతిపత్రం ఇస్తున్న మున్సిపల్ చైర్మన్, తదితరులు

చీరాల: చీరాల మున్సిపాలిటీ మొట్టమెదటి చైర్మన్ అయిన దివంగత అన్నదాత నాగేంద్రుడు కాంస్య విగ్రహాన్ని మున్సిపాలిటీ అవరణలో ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఆదివారం ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు కోరారు. ఎమ్మెల్యే వినతి పత్రాన్ని అందించిన వారిలో అన్నదాత లక్ష్మీనరసింహారావు, పాండురంగారావు, రమేష్, మాజీ కౌన్సిలర్ గోలి జ్ఞానప్రసాద్, గోలి గిరి తదితరులు ఉన్నారు.

శింగరకొండ దర్శిని



అలంకరణలో ప్రసన్నాంజనేయ స్వామి

అద్దంకి: శుభకృత్ నామ సంవత్సరం. ఉత్తరాయణం పాల్గుణ మాసం రోహిణి నక్షత్రం షష్టి తిథి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర ఆదివారం తెలిపారు. ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

త్రిపురాంతకం: మార్కాపురం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో శ్రీనివాసులునాయుడు ఆధ్వర్యంలో త్రిపురాంతకం ఎస్ఈబీ స్టేషన్ పరిధిలో పలు గ్రామాల్లో శని, ఆదివారాల్లో నాటుసారా స్థావరాలపై విస్తృత దాడులు పోలీసులు నిర్వహించారు. 50 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి 10 కేజీల బెల్లం, 7 సీసాల నాటుసారాను స్వాధీనం చేసుకొని, కేశినేనిపల్లె గ్రామానికి చెందిన మాండ్రగుర్తి ఆదిలక్ష్మి, లేళ్లపల్లి గ్రామానికి చెందిన అలుగుసాని పుల్లయ్య, దువ్వలి గ్రామానికి చెందిన మాండ్రగుర్తి తిరుపతయ్యలను అదుపులోకి తీసుకున్నట్లు డీటీఎఫ్ పోలీసులు బాలరంగయ్య, చంద్రశేఖర్ తెలిపారు.

చంద్రబాబు రాజకీయమంతా నీచ సంస్కృతే



అభినందన సభలో మాట్లాడుతున్న గురునాథం

చీరాల రూరల్: చంద్రబాబు రాజకీయ జీవితం చీకటి కోణం, అబద్ధాల బతుకు, నీచమైన సంస్కృతితో నిండుకొని ఉంటుందని సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అటవ్యక్షుడు మాదిగాని గురునాథం పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడికి నల్లబోతుల రాజ్‌కమార్ ఆదివారం రాత్రి స్థానిక రామనగర్ ఆర్టీసీ గ్యారేజి వద్ద అభినందన సత్కార సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గురునాథం పాల్గొని మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మన రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్నారని చెప్పారు. చంద్రబాబు హయంలో దళిత, గిరిజనులను దగ్గరకు కూడా రానీయకుండా పదవులు అందించకుండా వేధించిన సంగతి అందరికి గుర్తుందన్నారు. మూడు రాజధానులకు మద్దతుగా తాళ్లాయపాలెం జంక్షన్ వద్ద చేపట్టిన ఉద్యమం ఇంకా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, మాజీ డిప్యూటి కలెక్టర్ ముంగా వెంకటేశ్వర్లు, బాపట్ల ఎంపీపీ హరి, దేవరపల్లి బాబురావు, మెగిలి మధు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద సేవల దాతృత్వం అభినందనీయం



శంకుస్థాపనలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం

- ఎమ్మెల్యే కరణం బలరాం

చీరాల: పత్తిపాటి రంగమ్మ, సుబ్బయ్యనగర్ కాలనీ ఏర్పాటు చేసి 90 మంది పేదలకు సొంత ఇంటిని నిర్మించేందుకు ఉచితంగా ఒక్కొక్కరికి సెంట్ల స్థలం ఇవ్వడం అభినందనీయమని ఎమ్మెల్యే కరణం అన్నారు. ఆదివారం కారంచేడు రోడ్డులోని ప్రైడ్ స్కూల్ పక్కన 90 నూతన గృహాల నిర్మాణానికి శంకుస్థాపనకు ఎమ్మెల్యే కరణం ముఖ్య అతిథిగా హాజయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఆర్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ 90 పేదలను గుర్తించి ఉచితంగా రెండు సెంట్ల చొప్పున స్థలాలు ఇవ్వడం ప్రతి ఒక్కరూ అభినందించాల్సిన విషయమన్నారు. వీరికి ప్రభుత్వ పరంగా పక్కా గృహాలు నిర్మాణానికి, రోడ్డు, మౌలిక వసతులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఇలాంటి ట్రస్టులు పేదలకు గూడు కల్పించేందుకు ముందుకు రావాలని, అందుకు తన సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం, వైస్ చైర్మన్ జైసన్‌బాబు, కౌన్సిలర్లు కీర్తి వెంకటరావు, కంపా అరుణ్, యానాదిరావు, పార్టీ నాయకులు అనీల్, శివ, తాడివలస దేవరాజ్, బుర్ల మురళీ, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంఘ సేవలు ప్రశంసనీయం



మాట్లాడుతున్న న్యాయమూర్తి నరసింహారావు

అద్దంకి: విశ్వబ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు ప్రశంసనీయమని విజయవాడ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ డీ నరసింహారావు అన్నారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన విశ్వబ్రాహ్మణ పరిచయ వేదిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పొన్నపల్లి బ్రహ్మానందం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అందరూ సేవా భావం కలిగి ఉండాలన్నారు. భవిష్యత్‌లో కులాలకు అతీతంగా అన్ని కులాలకు సేవలు అందించాలని కోరారు. న్యాయమూర్తిని సంఘ పెద్దలు దుశ్శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో హైద్రాబాద్ విశ్వకర్మ ఫౌండేషన్ చైర్మన్ అండలూరి రవీంద్రాచారి, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మునగంటి నరసింహాచారి, పీసీసీ మెంబర్ నల్లగట్ల ఈశ్వరాచారి పాల్గొన్నారు.

దివ్యాంగుడికి గాలి మిషన్ బహూకరణ



దివ్యాంగుడు హుస్సేన్‌కు గాలిమిషన్ అందజేస్తున్న సంస్థ సభ్యులు

మార్టూరు: మండలంలోని చిమ్మిరిబండ గ్రామానికి చెందిన దివ్యాంగుడు హుస్సేన్‌కు ఆదివారం దాతలు రూ.40 వేలు విలువైన గాలి మిషన్‌ను అందజేశారు. చారిటీ బాక్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రావినూతల యోహాను ఆధ్వర్యంలో కోట శ్రీదేవి, వివేక్, వెంకట శివప్రసాద్‌ల ఆర్థిక సహాయంతో స్థానికుల ఆధ్వర్యంలో హుస్సేన్‌కు గాలి మిషన్‌ను అందజేశారు. పోలియో మూలంగా రెండుకాళ్లు చచ్చుబడిపోయి సైకిళ్లకు పంచర్లు వేసుకుంటూ జీవనం సాగిస్తున్న హుస్సేనన్‌కు గాలి మిషన్‌ను అందజేసిన చారిటీ బాక్స్ సంస్థ ప్రతినిధులను గ్రామస్తులు అభినందించారు.

ఏసు మార్గం అనుసరణీయం



మాట్లాడుతున్న శాప్‌నెట్ కృష్ణచైతన్య

- రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి: ఏసు మార్గం సర్వజన అనుసరణీయమని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. ఆయన ఆదివారం సంతమాగులూరు మండలంలోని గురిజేపల్లి గ్రామంలో నిర్వహించిన సియోన్ అపోస్తలిక్ మినిస్ట్రీస్ 24వ వార్షికోత్సవ కూటములకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో క్రైస్తవ పెద్దలు, పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో ప్రవేశాలు

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆరు తరగతి, ఏడో తరగతి, ఇంటర్‌లో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో 40, ఏడో తరగతిలో 7, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 40 మందికి సీట్లు ఉన్నాయన్నారు. ఈ నెల 27వ తేదీ నుంచి ఏప్రిల్ 20వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సురేఖ అన్నారు. అనాథలు, బడిబయట పిల్లలు, డ్రాపౌట్స్, పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీపీఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సురేఖ సూచించారు.

పోలీసు లాంఛనాలతో ఏఆర్ కానిస్టేబుల్ అంత్యక్రియలు

కంభం: అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని రావిపాడు గ్రామానికి చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కేబీ. క్రిష్టారెడ్డి అంత్యక్రియలు ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై నాగమల్లేశ్వరరావు, ఏఆర్ సిబ్బంది పాల్గొని పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. మట్టి ఖర్చుల కింద రూ. 30,000 నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. డిపార్టుమెంట్ నుంచి రావాల్సినవి త్వరగా వచ్చే విధం చూస్తామని ఎస్పీ తెలిపినట్లు ఎస్సై కుటుంబ సభ్యులకు తెలిపారు.